దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

గురువారం

31 07 2025

సంపుటి 1 | సంచిక 92

పేజీలు : 02

UDYAM / TS-09-0148996

అంతరిక్షంలోకి దూసుకెళ్లిన నిసార్ ఉపగ్రహం

దశ, శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ,అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ సంయుక్తంగా అభివృద్ధి చేసిన భూపరిశీలనా ఉపగ్రహం 'నిసార్ సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. మొత్తం 2,392 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని భారత్‌కు చెందిన GSLVF16 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి మోసుకెళ్లింది. జీఎస్ఎల్‌వీ రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని 740 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య అనువర్తిత కక్ష్యలోకి చేర్చింది.బుధవారం సాయంత్రం సరిగ్గా 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. దీనితో నిసార్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఈ ప్రయోగం కోసం ఇస్రో, నాసా

కలిసి మొత్తం 1.5 బిలియన్ డాలర్లను ఖర్చు చేశాయి. ఈ ప్రతిష్ఠాత్మక మిషన్ ద్వారా భూమి ఉపరితలాన్ని పరిశీలించే విధానంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. అదేవిధంగా సహజ విపత్తులను, పర్యావరణ మార్పులను ట్రాక్ చేయడంలో నిసార్ ఉపగ్రహం కీలకపాత్ర పోషించనుంది.నిసార్ (నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్) అనేది ఒక చారిత్రాత్మక ప్రాజెక్టు అని ఇస్రో, నాసా సైంటిస్టులు చెబుతున్నారు. ఇది డ్యూయల్‌ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్ (నాసా ఎల్‌బ్యాండ్, ఇస్రో ఎస్‌బ్యాండ్) ను ఉపయోగించి భూమిని మొదటిసారిగా పరిశీలించనుందని తెలిపారు. ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలోకి చేరిన తర్వాత అది ప్రతి 12 రోజులకు భూమిని, మంచుతో కప్పబడిన ఉపరితలాలను 242 కిలోమీటర్ల వెడల్పుతో అధికరిజల్యూషన్ చిత్రాలతో స్కాన్ చేస్తుందని వెల్లడించారు. అందుకోసం మొదటిసారిగా స్వీప్‌సార్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

ఆగస్టు 4న నల్గొండ రెసిడెన్షియల్ స్కూల్

భూమి పూజ

రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది

నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు: మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

దశ, హైదరాబాద్:

రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు సంబంధిత అధికారులు,కన్సల్టెన్సీ తో మంత్రుల నివాస సముదాయంలోని తన క్యాంపు కార్యాలయంలో నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ, మినిస్టర్ క్యాంప్ ఆఫీసు ప్రారంభోత్సవం పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 4న ఉదయం నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ ఉంటుందని,అదే రోజు ఇటీవల నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నమూనాలను మంత్రి పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. 22 ఎకరాల్లో 5,36,194 స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో సుమారు 200 కోట్ల అంచ నాతో అధునాతన హంగులతో స్కూల్ నిర్మాణం చేయనున్నామని మంత్రి వెల్లడించారు. అకాడమీ మిగతా 2లో



టీసీఎస్ లేఆఫ్స్ వేళ..

ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలంటూ కీలక ప్రకటన

దశ, హైదరాబాద్: భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది కల్లా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12,200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేల దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది.ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఓ జాతీయ మీడియాతో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ మిగతా 2లో

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందచేస్తాం

- ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి

దశ, ఇబ్రహీంపట్నం: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందచేస్తాం, ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు వస్తాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్ లో ఇబ్రహీంపట్నం మండలం, మున్సిపాలిటీ, అదిబట్ల మున్సిపాలిటి పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నామని మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్, తహశీల్దార్ సునీత, మునిసిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ తో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు, వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదేశం

దశ, హైదరాబాద్: ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

బాలాపూర్ గణనాథుడి పనులు ప్రారంభం..

రెండు తెలుగు రాష్ట్రాల్లో గణనాధుని లడ్డు అంటేనే గుర్తొచ్చేది బాలాపూర్.ఈ లడ్డుకు విశేషమైన ఆదరణ కూడగట్టుకున్నది. 2025వ సంవత్సరానికి బాలాపూర్ వినాయకుని మండపం సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి దేవాలయ నమూనా ఏర్పాటు చేస్తున్నామని, నమూనాలు పనులు షామీర్పేట్ లో కళాకారుల ప్రారంభించినట్లు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కొత్త ఆకర్షణతో ప్రజలను ఆకట్టుకుంటున్న బాలాపూర్ గణనాథుడు ఈ సంవత్సరం మరో కొత్త నమూనాతో ప్రజలను ఆకట్టుకోబోతున్నాడని అధ్యక్షులు తెలిపారు. - దశ, రంగారెడ్డి



ఫామ్ హౌస్ లో రహస్య మంతనాలు

దశ, హైదరాబాద్:

ప్రస్తుతం రాష్ట్రంలో వేడి వేడిగా జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఫామ్ హౌస్ లో కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు కీలక భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా రాజకీయ పరిణామాలపై వీరిమధ్య సుదీర్ఘమైన చర్చ జరుగుతున్నట్లు తెలిసింది. ప్రధానంగా మూడు అంశాలతో పాటు మరికొన్ని అంశాలపై వీరు సుదీర్ఘంగా చర్చిస్తున్నట్లు మిగతా 2లో

- మూడు అంశాలతో సుదీర్ఘంగా చర్చ
- త్వరలో పార్టీ ప్రధాన నాయకులతో పాటు మండల, జిల్లా స్థాయి నాయకులతో సమావేశం

కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట

హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ 02

అట్టపెట్టెలలో నోట్ల కట్టలు

ఏపీలో మద్యం స్కామ్ రంగారెడ్డిలో నగదు డంప్ పట్టివేత

దశ, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది. అక్రమ మద్యం నగదు డంప్‌ను ఎపి సిట్ అధికారులు పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలో నగదును ఎపి సిట్ అధికారులు పట్టుకున్నారు. సులోచన ఫార్మస్ గెస్ట్‌హౌజ్‌లో 12 అట్టపెట్టెల్లో దాచిన రూ.11 కోట్ల నగదును పట్టుకున్నారు. రాజ్ కసిరెడ్డి సూచనల మేరకు నగదును 12 బాక్సుల్లో ఉంచినట్టు గుర్తించారు. నిందితుడు వరుణ్ పురుషోత్తమ్ వాంగ్మూలం ఆధారంగా ఎపి సిట్ సోదాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో ఎ40గా వరుణ్ పురుషోత్తమ్ ఉన్నాడు. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ ప్రాతపైనా విచారణ చేస్తున్నారు.రాజ్ కెసి రెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదును 12 అట్ట పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు అధికారులు గుర్తించారు. వరుణ్ పురుషోత్తమ్ నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ లో రూ.3500 కోట్ల పైగా అక్రమాలు జరిగినట్టు అధికారులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

రష్యాలో భారీ భూకంపం

పలు దేశాలకు సునామీ వార్నింగ్..

దశ, మాస్కో: రష్యాలో బుధవారం భారీ భూకంపం సంభవించింది. రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పం సమీపంలో 8.7 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. కొన్నిచోట్ల రిక్టర్ స్కేలుపై 8.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. కమ్చట్కా ద్వీపకల్పం సమీపంలో సంభవించిన భారీ భూకంపంతో జపాన్ తన పసిఫిక్ తీరానికి సునామీ హెచ్చరికను జారీ చేసింది. పసిఫిక్ తీరంతో పాటు అమెరికా, రష్యాలోనూ సునామీ హెచ్చరికలు జారీ చేశారు. జపాన్ పసిఫిక్ తీరం వెంబడి 3 మీటర్ల ఎత్తు వరకు అలలు ఎగిసి పడతాయని, సునామీ వచ్చే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ హెచ్చరిక జారీ చేసింది. హెచ్చరిక చేసిన అరగంటలోపు ఉత్తర జపాన్ తీరాలపై ఇది ప్రభావం చూపే అవకాశం ఉందని అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. జపాన్ తరచూ భూకంపాలకు లోనవుతుంది.

30 ఏళ్ల వయస్సులో బర్న్ అవుట్..

శాండ్విచ్ జనరేషన్ పెరుగుతున్న ఆత్మహత్య రేటు

క్లిష్టమైన జీవిత దశలో శారీరక ఆరోగ్య సమస్యలు

దశ,హైదరాబాద్:

ఆర్థిక ఒత్తిడి, కుటుంబ సంరక్షణ విధులు మరియు కెరీర్ డిమాండ్లు 30 ఏళ్ళలో బర్న్‌అవుట్ కు కారణమవుతున్నాయి. ఈ 'శాండ్విచ్ జనరేషన్' పెరుగుతున్న ఆత్మహత్య రేటును ఎదుర్కొంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు."ఒక వ్యక్తి ఎదుర్కొంటున్న అనేక ఒత్తిళ్లలో డిప్రెషన్ ఒకటి కావచ్చు, కానీ డిప్రెషన్ తో బాధపడని వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉంది" అని అన్నారు. '' 30 ఏళ్ళ వయస్సులో ఉన్నవారు తీవ్రమైన భావోద్వేగ ఒత్తిడికి గురవుతారు. వారు బహుళ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది. కెరీర్లు, పిల్లలు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, ఆర్థిక అవసరాలను నిర్వహించాల్సి ఉంటుంది.పిల్లల పెంపకం, కుటుంబ సంబంధాలు మరియు వృద్ధుల సంరక్షణ 30 ఏళ్ళ వయస్సు వారిలో మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం

చేస్తాయి. సమాజ ఆకాంక్షలను చేరుకోవాలనే ఒత్తిడి ఒంటరితనాన్ని పెంచుతుంది. చేరుకోని జీవిత లక్ష్యాల నుండి నిరాశ వైఫల్య భావనలను సృష్టిస్తుందని మానసిక వైద్యుడు డాక్టర్ డేవిడ్ టియో వివరించారు. సోషల్ మీడియాలో ఇతరులతో జీవితాలను పోల్చడం వల్ల ఒత్తిడి పెరుగుతుందని, మిగతా 2లో

మంత్రి ఉత్తమ్ కి దమ్ముంటే.. కన్నెపల్లి పంపుహౌజ్ ప్రారంభించాలి

- పన్నెండు మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు పోదాం దమ్ముందా...?
- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

02